


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 21 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 6


# లింగన్నా వెళ్లొస్తం...





### ముగిసిన పెద్దగట్టు జాతర
### మకర తోరణం తరలింపు

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** ఐదు రోజుల పాటు సాగిన శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతర గురువారంతో ముగిసింది. జాతరకు తరలి వచ్చి లింగన్నను దర్శించుకున్న భక్తులు మమ్ములను సల్లంగా చూడు మల్లొచ్చే జాతరకు తిరిగి వస్తాం... అంటూ తిరుగుముఖం పట్టారు. జాతర ప్రారంభానికి ముందు ఖాసీంపేట నుండి తెచ్చిన పసిడి కుండలను అలిశెట్టి వంశస్తులు తీసుకెళ్లారు. సూర్యాపేట పట్టణంలోని గొల్లబజారు నుండి తీసుకవచ్చిన మకరతోరణాన్ని తిరిగి కోడి, వల్లపువారి ఇంటికి తరలించారు. ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఓరిస్సా, చత్తీస్ గడ్, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి గట్టుపై ఉన్న లింగన్న, చౌడమ్మ తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ముగింపు రోజున కూడా భక్తులు లింగా.. ఓ లింగా.. అంటూ దిక్కులు పిక్కటిల్లెలా శివనామస్మరణ చేశారు. శివసత్తులు, పోతురాజుల విన్యాసా లు చేయగా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. బేరీల చప్పుళ్ళతో కాళ్లకు గజ్జెలు కట్టుకొని, గజ్జెల లాగు లు ధరించి వీరచండు చేతపట్టుకొని వీరడోలు మోగిస్తూ సందడి చేశారు. (మిగతా 5లో)



## మిర్చి రైతులను ఆదుకోవాలి
### రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

**ప్రజాపక్షం/చింతలపాలెం:** మార్కెట్ జోక్యం పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాబట్టి మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మేళ్ళచెరువు, చింతలపాలెం (మల్లారెడ్డి గూడెం) మండలాల్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, జిల్లా నాయకత్వంతో కలిసి ఆమె మిర్చిరైతులను కల్లాల వద్ద కలుసుకొని వారి బాదలను అడిగి తెలుసుకున్నారు. మేళ్ళచెరువుకు చెందిన లావూరి శ్రీను 5 ఎకరాలను ఒక్కోక్క ఎకరం రూ. 27వేల చొప్పున కౌలుకు తీసుకొని రూ. 10లక్షలతో మర్చి పంట సాగు చేయగా పెట్టిన పెట్టుబడి రావడం లేదన్నారు. 10లక్షలు రూ. 2ల వడ్డీతో తీసుకవచ్చి మిర్చి పంట సాగు చేయగా ప్రస్తుతం ఉన్న రేట్లతో పెట్టిన పెట్టుబడి, కూలీల ఖర్చులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రైతులు గుగులోతు హుస్సేన్(కౌలు రైతు), కొర్ర కాంతమ్మ, వెంకన్న, గొంగరెడ్డి లక్ష్మారెడ్డిలు రెండు ఎకరాల చొప్పున మిర్చి పంటను సాగు చేయగా ఆమె వారి మిర్చితోట వద్దకు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ మిర్చిని వరంగల్, ఖమ్మం మార్కెట్‌కు తీసుకెళ్లగా మద్దతు ధర లభించకపోయిన ఎంత ధర వస్తే అంతకు అమ్ముకొని రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మిర్చి పంట సాగుకు ఖర్చులు పెరిగిన దిగుబడితో పాటు ధర కుడా తగ్గడంతో తీవ్రంగా నష్టపోతున్నామని వివరించారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి నా ఫెడ్ ద్వారా మర్చి పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంబాల శ్రీనివాస్, దొడ్డ వెంకటయ్య, కౌలు రైతుల జిల్లా అధ్యక్షులు అన్నెం పాపిరెడ్డి, హుజూర్ నగర్ మండల కార్యదర్శి మామిడి నర్సయ్య, రైతు నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లింగన్న హుండీకి గండి?

### పత్తాలేని పాలకవర్గం
### కానుకల లెక్కింపులో... నిఘా కెమెరాలు లేవు
### పోలీస్ భద్రత లేదు
### నోట్ల కట్టల వద్ద సంబంధం లేని వ్యక్తులు



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** దేవాదాయ శాఖ అధికారులు, పాలక మండలి తీరుతో లింగన్న హుండీ ఆదాయానికి గండి పడిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతర ముగియటంతో గురువారం దేవాదాయ శాఖ భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపును చేపట్టారు. ఈ లెక్కింపును దగ్గరుండి చూసుకోవాల్సిన పాలకవర్గ సభ్యులు పత్తా లేరు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం హుండీ లెక్కింపు సిసి కెమెరాల నిఘాతో పోలీసు భద్రత నడుమ చేయాల్సి ఉంది. కానీ ఇలాంటి నిబంధనలు ఏవి దేవాదాయశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. లెక్కించిన నోట్ల కట్టలను గుట్టలుగా పేర్చి పెట్టిన చోట ఏలాంటి సంబంధం లేని ఓ రాజకీయ నాయకుడిని అక్కడ కూర్చోబెట్టడం పలు అనుమానాలకు తావిస్తుంది.

రెండేళ్ళకు ఒకమారు జరిగే శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతర గురువారంతో ముగిసింది. దీంతో దేవాదాయ శాఖ అధికారులు భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపును గట్టుపైన చేపట్టారు. ఈ కానుకల లెక్కింపుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దేవాదాయ శాఖలో పని చేస్తున్న 44 మంది ఉద్యోగులు (మిగతా 5లో)

## హుండీ లెక్కింపు పూర్తి
### పెరిగిన పెద్దగట్టు ఆదాయం
### గత జాతర కన్నా రూ.5లక్షల 59వేల 392

**ప్రజాపక్షం/చివ్వెంల :** శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర భక్తులు సమర్పించిన కానుకల హుండి లెక్కింపు గురువారం ఉదయం 11గంటల నుంచి రాత్రి 8గంటలకు ముగిసింది.44మంది దేవాదాయశాఖ ఉద్యోగులు 25హుండిలలో భక్తులు వేసిన కానుకలను లెక్కించారు. మొత్తం రూ.31లక్షల 29వేల 696 రుపాయాలు వచ్చింది. గత జాతర కన్నా ఈ జాతరలో హుండి ఆదాయం రూ.5లక్షల 59వేల 392 రూపాయాలు అధికంగా వచ్చింది. అలాగే మిశ్రమ వెండి 425గ్రాములు వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ పరిశీలకులు బి.సుమతి, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, ఇఒ కుశలయ్య పాల్గొన్నారు.





## రూ. 5వేల ఆర్థికసాయం

**ప్రజాపక్షం/మునగాల:** జర్నలిస్టుల సంక్షేమే లక్ష్యంగా కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ పని చేస్తుందని అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. గురువారం మండలంలోని నరసింహులగూడెంకు చెందిన స్నేహాటివి జర్నలిస్టు సోమపంగు వెంకటేశ్వర్లు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతుండడంతో రూ. 5వేల ఆర్థికసాయం అందజేసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తన కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, తోటపల్లి నాగరాజు, కలకొండ బుచ్చి రాములు, కుర్ర రామారావు, గడ్డం లక్ష్మి నారాయణ, మొగిలిచర్ల నాగరాజు, సోమపంగు సూర్యతేజ ఉన్నారు.

## బియ్యం అందజేత



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** మండలంలోని వెదిరేవారిగూడెంలో లింగంపల్లి రాజు ఇటీవల అకాల మరణం చెందాడు. ఆయన దహన సంస్కారాలు చేయడానికి కూడా కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని సోషల్‌మీడియా, పత్రికల్లో వార్త కథనాలు వెలువడ్డాయి. విషయం తెలుసుకున్న నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆయన కుటుంబానికి బియ్యం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సట్టు స్వామి, చరణ్, హరిప్రసాద్, లింగయ్య, మహేశ్వరి, అనసూయ, లక్ష్మి, సరిత, సత్తెమ్మ, తిరుపతమ్మ, జానకమ్మ పాల్గొన్నారు.

## జిల్లా ఎక్సైజ్ సూపరిండెంటెంట్‌కు టికెజికెఎస్ ఆధ్వర్యంలో సన్మానం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి జిల్లా నూతన ఎక్సైజ్ సూపరిండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన విష్ణుమూర్తిని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం శాలువాతో సన్మానించారు. జిల్లాలో గీతా కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, నందనంలో తాటి ఈత ఉత్పత్తుల నీరా పరిశ్రమల కేంద్రాన్ని సత్వరమే ప్రారంభించాలని సంఘం ఆధ్వర్యంలో కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కలు గీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య, బస్వాపురం కల్లు గీత సహకార సంఘం గ్రామ కార్యదర్శి మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు



**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు మానసిక వత్తిడికి గురికాకుండా చదువుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్ మునగాల ప్రిన్సిపల్, మోటివేషన్ స్పీకర్ బూర సైదయ్య గౌడ్ అన్నారు. గురువారం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. సూర్యోదయం కంటే ముందే లేచి రాత్రి ఏడు గంటలకే నిద్రపోవాలన్నారు. బలవర్ధకమైన పౌష్టికాహారం, ఆకు కూరగాయలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. కోదాడ మండల విద్యాధికారి సలీం సరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధించడానికి మోటివేషన్ తరకులు, ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రణాళిక ప్రకారం చదివి ఉత్తమమైన మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ‘నేనెక్కడున్న’ సినిమాను ప్రజలు ఆదరించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** నేనెక్కడున్న సినీమాను ప్రజలు ఆదరించాలని సినిమా డైరెక్టర్, కోదాడ పట్టణవాసి మాధవ్ కోరారు. గురువారం పట్టణంలో అజగవా ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న నేనెక్కడున్న సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సందేశాత్మక చిత్రాలతో కోదాడ వాసులు సినీరంగంలో రాణిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం జర్నలిజం, సామాజిక కోణంలో నేనెక్కడున్న అనే చిత్రాన్ని హిందీ, తెలుగు బాషల్లో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాత మారుతి శ్యాంప్రసాద్ రెడ్డి వ్యవహరిస్తుండగా హిరో మిమో చక్రవర్తి, హీరోయిన్ శశాచత్రి, ప్రముఖ నటులు బ్రహ్మనందం, పోసాని కృష్ణమురళి, తనికెళ్ళ భరణి, షియాజ్ సిండే, మహేష్ ముంజేకర్‌లతో పాటు చాలా మంది సినీ పరిశ్రమ నటులు ఉన్నట్లు తెలిపారు. మంచి సందేశాత్మక చిత్రంతో ప్రజల ముందుకు వస్తున్నామని ఆదరించాలని కోరారు. ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలిపారు. అనంతరం ఆయనను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ సమావేశంలో ఓ పిట్ట కథ డైరెక్టర్ చందు ముండేటి, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## రెండో రోజు స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/భువనగిరి :** స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలు రెండవ రోజు ఉదయం యాగశాల ప్రవేశం నిర్వహించారు. తదుపరి అగ్ని మథనం, అగ్ని ప్రజ్వలన కార్యక్రమాలు జరిగాయి. యాగశాలలో మూర్తి కుంభ మండల అగ్ని స్థాపనాది పాంచరాత్ర ఆగమోక్త పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దివ్యదేశ బహుమానం సమర్పణలో భాగంగా మొదటిరోజు నేడు మొట్టమొదటి దివ్యదేశం తమిళనాడులోని శ్రీ రంగం దివ్య దేశం నుండి ఆలయ ప్రథమ ఆచార్య పురుషులు శ్రీ పరశర లక్ష్మి నృసింహ భట్టర్ స్వామి వారు శ్రీ రంగనాథ స్వామి వారి శేష వస్త్రం, మాల, అభయహస్తం తీసుకొని వచ్చి స్వర్ణగిరి దేవస్థానమ్ వ్యవస్థపాక ధర్మకర్త శ్రీ మానేపల్లి రామారావు దంపతులకు మానేపలి మురళీకృష్ణ దంపతులకు అందచేశారు. పై కార్యక్రమంలో శ్రీ శ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానూజ జీయర్ స్వామి వారు వేంచేసి తమ మంగళశాసనములు అందించారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించుటకు ఆలయ ధర్మకర్తలు శ్రీ మానేపల్లి రామారావు, మానేపల్లి మురళీకృష్ణ చేతులమీదుగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి సమక్షంలో గరుడ పటమును శాస్త్రోక్తంగా ధ్వజ స్థంభం వద్ద ఎగురవేశారు. అనంతరం సంతానం లేని దంపతులకు గరుడ ప్రసాదాన్ని అందించారు. అనంతరం శ్రీ స్వామి వారిని సూర్యప్రభ వాహనంలో కొలువుదీర్చి మేళ తాళాలు మంగళ వాద్యాల నడుమ ఆలయ తిరు మాడ వీధులలో ఊరేగించారు.

## ఇండియన్ ఒలంపిక్స్‌లో మెరుపులు



**ప్రజాపక్షం/నందికొండ:** ఉత్తరాఖండ్ లో ఈనెల 3 నుంచి 16వ తేదీ వరకు జరిగిన నెట్ బాల్ 38వ ఇండియన్ ఒలంపిక్స్ లో సెయింట్ జోసఫ్ పాఠశాల విద్యార్థినిలు జె సుప్లవి రాజ్, ఎస్కే రిజ్వానాలు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి అద్భుత ప్రతిభ చూపి రజత పతకాలనుసాధించారని నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కిరణ్ కుమార్ తెలిపారు.ఇండియన్ ఒలంపిక్స్ లో పతకాలను సాధించిన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత వారిని అభినందించి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఇండియన్ ఒలంపిక్స్ లో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించటం పట్ల ఇటు పాఠశాలకు అటు రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ఆ తరువాత విద్యార్థినులను కరస్పాండెంట్ సిస్టర్ మతీన పాఠశాల పిఈటి కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కోరారు. ఉపాధ్యాయులు ప్రమోషన్లు బదిలీలు, పండిట్ పిఈటి అప్గ్రేడేషన్, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీస్, టెట్‌ల కోసం కృషి చేసిన గాల్‌రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డికి మా మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తామని ప్రతి ఓటరు స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతి మల్లేష్, రంగారెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంచి రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కాల్య శ్రీశైలం, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు

## మలబార్ గోల్డ్ అండ్ డైమాడ్స్ చారిటబుల్ స్కాలర్‌షిప్




**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 76 మంది హైద్రాబాద్ దిల్‌సుఖ్‌నగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమాడ్స్ చారిటబుల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. గురువారం కళాశాల ఆవరణలో ఎంపికైన విద్యార్థులకు ఒక్కోక్కరికి రూ. 8వేల చొప్పున కంటోన్మెంట్ ఎమ్మెల్యే నారాయణన్ గణేష్, మాజీ కార్పొరేట్ పావని రెడ్డి, మలబార్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఎంపి అహ్మద్ లు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పెరుమాళ్ళ యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి మలబార్ గోల్డ్ అండ్ డైమాడ్స్ చారిటబుల్ ట్రస్టువారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సమాజంలో విద్య, వైద్య, పేదరికం నిర్మూలనకు వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి వాసు, లలిత, జ్యోతి, నవీన్, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలకు ఆట బొమ్మలు అందజేత

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న 5వ అంగన్‌వాడీ కేంద్రం లోని పిల్లలకు గురువారం మాజీ వార్డు సభ్యులు పర్వతం పురుషోత్తం అంగన్ వాడీ సూపర్‌వైజర్ మంజుల చేతుల మీదుగా ఆట బొమ్మలు అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మంజుల మాట్లాడుతూ దాతలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించడం అభినందనీయం అని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారంలను గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వరికుప్పల వెంకటమ్మ, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.





## బ్రహ్మోత్సవాలకు మంత్రులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆలయ కమిటీ చైర్మన్ సందిగారి బసవయ్య ఆధ్వర్యంలో గురువారము హైదరాబాదులో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్యలను బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలేటి బాల రామారావు, నడికుడి వెంకటేష్, శ్రీశైలం యాదవ్, భాస్కర్ గౌడ్, సుజాత, గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రామ్, కొండల్, ప్రదీప్ గౌడ్, రవిశంకర్ పాల్గొన్నారు.

## తల్లికి తలకొరివి పెట్టిన కూతురు



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని చిన్న లక్ష్మపూర్ గ్రామంలో తల్లికి తలకొరివి పెట్టిన సంఘటన గ్రామంలో కంటతడి పెట్టించింది. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పులిగిల్ల కనకమ్మ గుండే వ్యాధి సమస్యతో పోరాడి బుధవారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి ఉన్న ఒక్కగానొక్క కూతురు తలకొరివి పెట్టిన ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. ఈ సందర్భంగా మృతి చెందిన మృతురాలి నిరుపేద కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ స్థానిక మాజీ ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి వారికి మనోధైర్యాన్ని కల్పించి, అంతక్రియల కోసం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి రవి, పులిగిల్ల నరసింహులు, పులిగిల్ల రమేష్, బాల పోచయ్య, బాల నరసయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌ను పరామర్శించిన యెల్లంల సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండలంలోని కాటేపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కోడితల శ్రీధర్‌ను కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి పరామర్శించి తన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కాటెపల్లి, కదిరేణిగూడెంలలో ఇటీవల కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా నియమితులైన పడమటి రాంరెడ్డి, పైల్ల గణపతి రెడ్డి, మోటకొండూర్, ఆత్మకూర్ బ్లాక్ మహిళా కాంగ్రేస్ అధ్యక్షులుగా నియమించబడ్డ పచ్చిమట్ల మాదవి బాబు గౌడ్ లను శాలువాలతో సన్మానించారు. అనంతరం కంట మహేశ్వరస్వామి, ఈదమ్మ ఆలయాల నిర్మాణాలను సందర్శించి పరిశీలించారు. ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, అమరెందర్, మహేష్, వెంకటేష్, రమేష్, మల్లేష్, గంధమల్ల నరసింహులు, శ్రీను, మండల యూత్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు శివరాత్రి మత్యగిరి, శ్రీశైలం, ఇద్దయ్య పాల్గొన్నారు.



# సుందర్‌రాజ్ యాదవ్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఖమ్మంవరంగల్ నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక, స్వాతంత్ర అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్‌కు ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శి తూము వెంకన్న యాదవ్‌లు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో అఖిల భారత యాదవ సూర్యాపేట శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యాదవులు రాజకీయంగా చైతన్యం కావాలని కోరారు. రాజకీయంగా ఎదుగుతున్న యాదవ బిడ్డ సుందర్‌రాజ్ యాదవ్‌ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటారని చెప్పారు. యాదవులంత సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు.



ఈ సమావేశంలో శ్రీకృష్ణ ట్రస్టు ఉపాధ్యక్షులు గొడ్డేటి సైదులు యాదవ్, నాయకులు వీరబోయిన లింగస్వామి యాదవ్, పచ్చిపాల వెంకన్న, దేశబోయిన వెంకటరమణ యాదవ్, బదుగుల సైదులు యాదవ్, బండారు మల్లేష్ యాదవ్, కంచుగట్ల జానయ్య యాదవ్, సుంకరబోయిన వెంకన్న యాదవ్, యాదగిరి యాదవ్‌లు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్:** మండలంలో రంగుండ్ల గ్రామంలో సేవ సాదు గుడి ఆవరణలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలో భాగంగా ప్రచార రథాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ మార్గంలో నడవాలని అన్నారు. ఈ ప్రచార రథం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో తిరిగి సమాచారం తెలియపరుస్తూ ఫిబ్రవరి 23 వ తారీకున ఆదివారం హాలియాలో జరగబోయే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు బంజారా సోదరులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని



కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు భగవాన్ నాయక్, హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు నాయక్, ప్రజా సమైక్య జిల్లా అధ్యక్షుడు సర్దార్ నాయక్, గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మ భాయ్,పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# భక్తాంజనేయ స్వామి ఆలయంలో జలాధివాసం

**ప్రజాపక్షం /హాలియా:** శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా రెండో రోజు స్వామివారి జలాధివాస కార్యక్రమం నంది వెలుగు శ్రీ బాలాజీ గురుకుల్, త్రీశతాదిక ప్రతిష్టాచార్యుల బృందం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వితీయ కాలయాగ శాలార్చన, నిత్య హోమములు, ప్రతిష్ట మూర్తులకు లక్షోద్ధారన, అష్టమూర్తిగా స్వప్నం, 108 కళశాలచే స్వామివారికి కలశాభిషేకం శోభయానంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేద పారాయణం, బింబశుద్ధి పురస్కృత జలాధివాసం, పుణ్య వాహచనము, నిత్య విధులు, సోమనాధ పూజ, యాగి యాగేశ్వర పూజ, ఆదివాసాంగ హోమములు నీరాజన మంత్రపుష్కములు నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, గౌరవాధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్, పారిశ్రామిక వెత్త చిట్టిపోలు యాదగిరి, పేలపూడి బాలకృష్ణ, కార్యదర్శి వర్కాల సుధా



కర్ రెడ్డి, కోశాధికారి రేపాల వెంకన్న, గౌని రాజా రమేష్ యాదవ్, కాకునూరి చిన్న నారాయణ, రామాంజిరెడ్డి, చెన్ను వెంకటనారాయణ రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, నెర్మటి వెంకట్ రెడ్డి, వీరమల్ల శ్రీనివాస్, కృష్ణయ్య, కొమ్మనబోయిన చంద్రశేఖర్, సముద్రాల దామోదర్, రిమ్మలపూడి రామకృష్ణ, మిట్టపల్లి శ్రీనివాస్, బందిలి పెద్ద సైదులు, మంచుకొండ శ్రీనివాస్, మధు, భాస్కర్ రెడ్డి, పూజారులు రమణశర్మ, వెంకటాచార్యులు, గోవర్ధన రాఘవాచార్యులు, భీష్మాచారి, ఆంజనేయ స్వాములు పాల్గొన్నారు.

# జువలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా లైఫ్ మెంబర్‌గా డాక్టర్ మోదాల మల్లేష్

**ప్రజాపక్షం/నల్లగొండ (నకిరేకల్) :** నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, పరిశోధకుడు డాక్టర్ మోదాల మల్లేష్ జువాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా లైఫ్ మెంబర్‌గా ఎంపికయ్యారు. జంతు శాస్త్ర పరిశోధనలలో ఆయన చేసిన గణనీయమైన కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభించింది.డాక్టర్ మల్లేష్ పత్తి పంటలపై కీటకాల వైవిధ్యం పై పరిశోధన చేసినందుకు గాను కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డి పట్టా పొందారు. అంతేకాక,మొక్కజొన్న, మినప పంటలలోని కీటకాలపై కూడా విస్తృతంగా పరిశోధనలు చేశారు.



ఆయన పరిశోధన ఫలితాలు అనేక జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గల జర్నల్‌లలో ప్రచురించబడి, శా)య వర్గాల్లో విశేష గుర్తింపు పొందాయి.పరిశోధనల ద్వారా వ్యవసాయంలో సుస్థిరత, పంటల పరిరక్షణకు దోహదం చేయాలనే లక్ష్యంతో ముందుకుసాగే డా. మల్లేష్ సాధన ఈ గుర్తింపుకు దారితీసింది. ప్రస్తుతం ఆయన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (ఆటానమస్), నల్లగొండలో జంతుశాస్త్రం అధ్యాపకుడిగా సేవలు అందిస్తున్నారు.డాక్టర్ మల్లేష్‌ను సొసైటీ లైఫ్ మెంబర్‌గా ఎంపిక చేయడం పట్ల విద్యా, పరిశోధనా వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.



## ఎన్ఎస్ఆర్ ఆశయాలను సాధించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఆర్ పేదల ప్రజల కోసం నిత్యం ఉద్యమాలు చేశారని, ఆయన మార్గంలో నడిచి ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, పోలెబోయిన వరలక్ష్మీ, వినోద్‌నాయక్, గాదె పద్మ, బావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, కోటిరెడ్డి, ఊర్మిల, అరుణ, గోవర్ధని, లక్ష్మీ నారాయణ, రామచంద్రు, మట్టారెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/చండూరు:** ఈ నెల 23న మునుగోడులోని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న చండూరు మున్సిపాలిటీలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రేస్ పార్టీ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. ఫిబ్రవరి 23 ఉదయం శంకరా కంటి ఆస్పత్రి ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మాత్రమే కంటి పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. చండూరు నుండి మునుగోడు వరకు వచ్చే కంటి సమస్య రోగులకు ఉచిత రవాణా సదుపాయంను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## స్వచ్ఛత ర్యాలీ




**ప్రజాపక్షం నల్లగొండ టౌన్ :** పరిసరాల స్వచ్ఛత పై అవగాహన కల్పించే ప్రయత్నంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని భారత ఆహార సంస్థ జిల్లా సీనియర్ మేనేజర్ కె ఎన్‌కె ప్రసాద్ అన్నారు.భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవల్లో భాగంగా గురువారం జిల్లా కలక్టరేట్ వరకు సామూహిక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పని ప్రదేశాలు ఇతర బహిరంగ ప్రదేశాలలో మాత్రమే కాక, ఇతర పరిసరాల శుభ్రత, స్వచ్ఛత గణనీయంగా మెరుగుపడిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు బిల్లా శ్రీనివాస రావు, సతీశ, పవన్, కుసుమ, కాసిరెడ్డి, సుకుమార్, ఆదిమల్ల శంకర్, రాము నిర్వాహకులు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక వ్యాపారం చేసే వ్యక్తులపై కేసు నమోదు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక డంప్ చేసి వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై పోలీసులు కొరడా ఝులిపించారు. కొన్ని ఏళ్లుగా చేస్తున్న ఈ వ్యాపారానికి ఎస్సై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేసి ఇసుక వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తిరిగి మరల ఇలాగే నిబంధనలను అతిక్రమించి అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో హెచ్చరికలను బేఖాతలు చేసిన గూడూరు దిలీప్ రెడ్డి, బిట్ల నర్సిరెడ్డి అక్రమంగా ఇసుక అమ్ముతుండగా పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



## డాక్టర్ వి శ్రీలతకు పిహెచ్‌డి

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా పని చేస్తున్న డాక్టర్ వి శ్రీలత పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హడాసారాణి అధ్యక్షతన అభినందన సభను నిర్వహించారు. డాక్టర్ వి శ్రీలత ఉస్మానియా యూనివర్సిటి నుండి కువల యాశ్వ చరిత్ర సమగ్ర కావ్యాలను శీలనం అనే అంసంపై డాక్టర్ సూరంపూడి సుధా మార్గదర్శకత్వంలో పిహెచ్‌డి పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమెను అధ్యాపక బృందం అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్‌ఏ



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల పరిధిలోని కందుకూరు గ్రామానికి చెందిన లట్టుపల్లి మణెమ్మ శ్రీనివాస్ రెడ్డి (సిఎం వ్యక్తిగత సహాయకులు) కుమార్తె శృతిరెడ్డి వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం హైదరాబాద్‌లోని మన్నెగూడ ఆర్‌టిఏ కార్యాలయం ఎదురుగా ఉన్న బిఎంఆర్ సరిత కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకలకు దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, వెంకటయ్యగౌడ్, మాజీ జెడ్పిటిసి అరుణ సురేష్‌గౌడ్, గోవింద్, సురేందర్, పురుషోత్తం, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ జాను



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణానికి చెందిన షేక్ జాను రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అలకలంబ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు నియమిస్తూ నియామకపత్రం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో అందచేశారు. షేక్ జాను గతంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేశారు.

## ఎన్‌జి కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు




**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** అభివృద్ధి భవిష్యత్ తరాలకు ఆర్థిక ఫలాలను అందించే విధంగా ఉండాలని మాండ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కె, శివ చిత అన్నారు.నాగార్జున ప్రభుత్వ కళాశాలలో అర్థశాస్త్ర విభాగంలో గత రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సు దిగ్విజయంగా ముగిసింది. సమాపనోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన శివ చిత ప్రసంగిస్తూ తన జీవితంలో కుగ్రామం నుండి జీవితం కొనసాగించి ఒక విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్స్ లర్ అయ్యానని చెప్పారు. విద్యార్థులు మంచి లక్ష్యాన్ని కలిగి తనలాగా ఉన్న త స్థానానికి రావాలని చెప్పారు. శివాజీ విశ్వవిద్యాలయం,కొల్లాపూర్ అర్థశాస్త్ర విభాగం మాజీ ప్రొఫసర్ కాంబ్లీ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక గణాంకాలను విద్యార్థులకు వివరిస్తూ ఆర్థిక ఫలాలు మానవ అభివృద్ధికి దోహదపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం ప్రొఫసర్ అంజి రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి ప్రజలందరితో సమ్మిళితమై ఉండాలని తెలియజేశారు. నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ జాతీయ సదస్సుల వల్ల విద్యార్థుల్లో పరిశోధన దృక్పథం పెరుగుతుందని అన్నారు. జాతీయ సెమినార్‌కు దేశం నలుమూలల నుండి విద్యార్థులు ఆచార్యులు హాజరై ప్రజెంటేషన్ చేసి అభివృద్ధిపై వారి అభిప్రాయాలు తెలియజేశారు.కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ డాక్టర్ డి .మునిస్వామి, డాక్టర్ అదే మల్లేశం, సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ భట్టు కిరీటం, డాక్టర్ వెల్దండి శ్రీధర్, నర్సింగు కోటయ్య, జ్యోత్స్న, బొజ్జ అనిల్,అనిల్ అబ్రహం,ఎం సుధాకర్,జాజుల దినేష్, నాగరాజు, హర్షత్,అంకుస్, కవిత, శిరీష, శివరాణి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే నో ఎల్ఆర్ఎస్



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** తాను అధికారంలోకి వస్తే అనుమతి లేని ప్లాట్లను క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల ముందు చెప్పిన కాంగ్రెస్ నాయకులు అధికారంలో వచ్చాక ఎల్ఆర్ఎస్ వసూళ్లు చేయడం సరైంది కాదని, తాము తిరిగి అధికారంలో వస్తే అందరికి ఉచితంగా ప్లాట్లను క్రమబద్ధీకరిస్తామని బిఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదలు గూడును ఏర్పాటు చేసుకునేందుకు పైసాపైసా పొగుచేసి ప్లాట్‌ను కొనుగోలు చేస్తే ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో దోపిడి చేస్తుందన్నారు. గతంలో తమ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను అమలులో తీసుకవస్తే ప్రజలను దోచుకుంటున్నారని చిల్లరమాటలు మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు నేడు ఏలా ఎల్ఆర్ఎస్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ పై ప్రజల తిరుగుబాటు మొదలైందని చెప్పారు.

## పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత




**ప్రజాపక్షం/దేవరకొండ:** స్వచ్ఛ సర్వేక్షన్ 2024 మెరుగైన ర్యాంకే లక్ష్యంగా పనిచేయాలని మునిసిపల్ కమిషనర్ సుదర్శన్ ఆదేశాల మేరకు మునిసిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా అవగాహ కార్యక్రమం ఏర్పాటు చేసి మునిసిపల్ స్టాఫ్, వార్డు అధికారులకు, మెప్మా ఆర్పీలందరికి, శానిటేషన్ సిబ్బందికి సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రునాయక్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ ఐఈసి కార్యక్రమాలు, తడి పొడి చెత్తను వేరు చేయడం, సిటిజన్ ఫిడ్ బ్యాక్, ప్లాస్టిక్ నిషేదం తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆరిఫుద్దీన్, సినియర్ అసిస్టెంట్ రాకేష్, సినియర్ అకౌంటెంట్ ఆంజనేయులు, మెప్మా టిఎంసి జగమంతు, తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ ఆశయ సాధనకు కృషి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎంసీపీఐయు వ్యవస్థాపకుడు, రైతాంగ సాయుధ పోరాట యోధుడు మద్దికాయల ఓంకార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మే 12న ఓంకార్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 28న తహసీల్దార్ కార్యాలయాల ముందు చేపట్టే ధర్నాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశీ తదితరులు ఉన్నారు.




## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి శ్రద్ధాంజలి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోలు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బద్దం రాంరెడ్డి అత్త, మాజీ సర్పంచ్ బద్దం వరలక్ష్మిమాతృమూర్తి సామ కమలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పూలమల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు.



## ప్రభుత్వ దవాఖానలలో వైద్య సేవలు వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/మోటకొండూరు :** ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని ప్రైవేటు ఆసుపత్రిలో పోయి ఆర్థికంగా వెనుకబాటుకు గురి కావద్దని మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్ తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ చందెపల్లికి చెందిన బోట్ల స్వప్న కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల వెనకాల భాగంలో పెద్ద చీము గడ్డతో తీవ్రమైన నొప్పితో వచ్చిందని యాంటీబయోటిక్స్ సెలెన్స్, మం దులతో రెండు రోజులకు ఒకసారి డ్రెస్సింగ్ చేసి పూర్తిగా ఇన్ఫెక్షన్ తగ్గే వరకు ట్రీట్మెంట్ చేయడంతో పూర్తిగా నయమైందని తెలిపారు. ట్రీట్మెంట్ అనంతరం పేషెంట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాకటర్ విజయ్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రైవేటు ఆసుపత్రికి వెళితే కనీసం 20 నుంచి రూ.30 వేల వరకు ఖర్చు అయ్యేదని ఇక్కడ పూర్తిగా ఉచితంగా నయం చేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ కే.విజయ్ తెలిపారు.

## ఉదయ సముద్రం నీటిని ఎల్లారెడ్డిగూడ గ్రామానికి కేటాయించాలి

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రైతులు అధిక భాగం విలువైన భూమిని కోల్పోయారని,ఊరు చుట్టూ చెరువులు ఉన్నా కానీ ఆ చెరువులు నీళ్ల లేక ఎండిపోయి కబ్జాలకు గురవుతుందని, తక్షణమే ఉదయ సముద్రం నీటిని కాలువల ద్వారా ఆ చెరువులను నింపి, గ్రామ ప్రజలను రైతులను ఆదుకోవాలని, ఉదయ సముద్రంలోని అధిక భాగం నీటిని గ్రామానికి కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి మేడి వాసుదేవ్ డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు, శాంతి కుమార్, కోశాధికారి పాలే మహేష్ ఎల్లారెడ్డిగూడెం బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్,సీనియర్ నాయకులు మేడి అశోక్, నారపక రాజు,మేడి రామలింగయ్య పాల్గొన్నారు.

## మత్తులో చిత్తవుతున్న యువత

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో యువత మద్యానికి బానిసలై తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. మండల కేంద్రంలో, గ్రామాలలో మద్యం ఏరులైపారుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న పరిస్థితి నెలకొంది. గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోవడంతో ఉదయం, రాత్రి తేడా లేకుండా ఏ సమయంలోనైనా మద్యం దొరకడంతో యువత మద్యానికి బానిసలై జీవితాలను కొల్పతున్నారు. మండలంలో మద్యంతో పాటు, గుడుంబా కూడా విచ్చలవిడిగా దొరకడం జరుగుతుందని, తాగిన మైకంలో యువత గొడవలు, రోడ్డుపై నుండి వెళ్ళే వారిపై అసభ్య పదజాలంతో మాట్లాడడం వంటివి జరుగుతున్నాయని తక్షణమే ఎక్సైజ్, పోలీసు అధికారులు బెల్ట్ షాపులు, గుడుంబా వ్యాపారులపై దాడులు నిర్వహించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## హరితహారం చెట్లు తొలగించిన వారిపై కేసు నమోదు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలములోని వట్టిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గత నెల 29న క్రికెట్ ఆట ఆడటం కోసం కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ దేవాదాయ శాఖ భూమిలో ఉన్న హరితహారం చెట్లను జెసిబిలతో తొలగించి ధ్వంసం చేశారు.వట్టిపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి గురువారం గోన వంశీకృష్ణ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కెసు నమోదు చేయడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ మునగాల రంగారెడ్డి తెలిపారు.

# రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## కలెక్టర్ హనుమంత రావు



**ప్రజాపక్షం/యాదాద్రి :** మహిళలు, రైతు రుణాలు , రాష్ట్ర కేంద్ర పథకాల రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం మినీ మీటింగ్ హాల్‌లో బ్యాంకర్లతో 2024/25 డిసెంబర్ త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. యువత , స్త్రీలకు ఉన్న ఉపాధి అవకాశాల పై వారికి అవగాహన కల్పించి అట్టి రంగాలలో వారి అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు బ్యాంక్ ప్రతినిధులకు సూచించారు. అన్ని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు. బ్యాంకులకు నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని సంబంధిత బ్యాంకు అధికారులను ఆదేశించారు. సామాజిక, ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత, వేగం అవసరమని స్పష్టం చేశారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాదిలో 614.31 కోట్ల రుణ లక్ష్యానికి 523.15 కోట్లు మంజూరు చేశారు. మెప్మా ఆధ్వర్యంలో 88.14 కోట్ల రుణాలను మహిళకు అందచేయశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాబార్డ్ పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ (పిఎల్‌పి) 2025/26 పుస్తకాన్ని ఆవిష్కరించారు. గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణధికారి శోభా రాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ,ఆర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మి శ్రావ్య, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్, ఈడి ఎస్సి కార్పొరేషన్ శ్యామ్ సుందర్, జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## లింగన్న హుండీకి గండి?

(మొదటిపేజీ తరువాయి

హాజరయ్యారు. ఉదయం 11 గంటల నుండి ఈ లెక్కింపు కార్యక్రమం మొదలయ్యింది. దేవాలయ ప్రాంగణంలో 25 హుండీలను ఏర్పాటు చేయగా ఒక్కోక్కటిగా తెరచి భక్తులు వేసిన కానుకలను నోట్లు, చిల్లర వారిగా విడగొట్టారు. నోట్లను కట్టలుగా కట్టి కౌంటింగ్ మిషన్ ద్వారా లెక్కించారు. గత జాతరకు హుండీ ఆదాయం రూ. 25లక్షల 71వేల 296లు రాగా ఈ జాతరకు రూ.30లక్షల వరకు ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేశారు. కానుకల లెక్కింపులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు, పాలకవర్గ సభ్యులు కొన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సి ఉంది. హుండీల లెక్కింపు నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనికి తోడు కట్టుదిట్టమైన పోలీస్ భద్రత నడుమ కానుకల లెక్కింపు జరగాలి. కానుకల లెక్కింపుకు హాజరైన ఉద్యోగులు లుంగీ, బనీయన్, మెడలో టవల్ ధరించాల్సి ఉండగా అవేవి కనిపించలేదు. ఉద్యోగులు ప్యాంట్లు, షర్ట్స్ ధరించి లెక్కింపు చేయా ల్సి ఉంది. కానీ ఇవేవి హుండీల లెక్కింపు వద్ద కనబడలేదు. కానుకలను లెక్కించి నోట్ల కట్టలను గుట్టలుగా పేర్చిన చోట దేవాదాయశాఖకు, ట్రస్టు బోర్డుకు ఏలాంటి సంబంధం లేని ఓ మాజీ కౌన్సిలర్ భర్తను అక్కడ కూర్చోబెట్టడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇతర వ్యక్తులు ఎవ్వరు కూడా లెక్కింపు కేంద్రంలోపల ఉండకూడదు. కానీ దేవాదాయ శాఖ అధికారులే అతినినీ కూర్చోబెట్టినట్లు తెలిసింది. రాజకీయ నాయకులను అడ్డం పెట్టుకొని లింగన్న హుండీకి గండి పెట్టేందుకే దేవాదాయశాఖ అధికారులు నోట్ల కట్టల గుట్టవద్ద ఉంచినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈవిషయమై ఈవో కుశలయ్యను వివరణ కోరగా నిబంధనల ప్రకారమే తాము హుండీ లెక్కింపు చేపట్టామని చెప్పడం కొస మేరుపు.







### లింగన్న వెళ్లొస్తాం...

(మొదటి పేజీ తరువాయి)

**కొనసాగుతున్న హుండీ లెక్కింపు**

జాతరలో స్వామివారిని దర్శించుకోని భక్తులు హుండీలో వేసిన కానుకలను దేవాదాయశాఖ అధికారులు లెక్కింపు చేపట్టారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన లెక్కింపు రాత్రి పొద్దుపొయ్యేంత వరకు కొనసాగుతునే ఉంది. గత జాతరలో 25లక్షల 71వేల 296 ఆదాయం రాగా ఈ జాతరకు ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

ఊపిరి పీల్చుకున్న అధికారులు

**పోలీసులు సేవలు భేష్**

ఐదు రోజుల పాటు సాగిన జన జాతర ప్రశాంతంగా ముగియడంతో ఆయా శాఖల అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. రాత్రి పగుళ్లు విధులు నిర్వహించిన అధికారులు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారి దర్శనం కలిగేలా సేవలు అందించారు. ముఖ్యంగా పోలీసుల సేవలు బేష్‌గా ఉన్నాయని భక్తులు కితాబు ఇచ్చారు. జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్, సూర్యాపేట డిఎస్‌పి రవి, రూరల్, పట్టణ సిఐలు రాజశేఖర్, వీరరాఘవులు, చివ్వెంల ఎస్, సూర్యాపేట రూరల్ ఎస్‌ఐలు మహేశ్వర్, బాలు నాయక్‌లు భక్తుల నుండి ప్రశంసలు అందుకున్నారు.

# స్థలం ఇప్పించాలని వృద్ధురాలి నిరసన దీక్ష

**- ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశాం: తహసీల్దార్**






**ప్రజాపక్షం/ మధిర :** ఆక్రమణకు గురైన తన స్థలాన్ని ఇప్పించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఓ వృద్ధురాలు నిరసన దీక్ష చేపట్టింది. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన కనకపూడి కరుణమ్మ(85) అనే వృద్ధురాలు తన భూమిని ఆక్రమించుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించడం లేదంటూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగింది. కనకపూడి కరుణమ్మకు దెందుకూరు గ్రామంలో ఇంటి స్థలం ఉంది. ఈ స్థలాన్ని కొంతమంది అన్యులు ఆక్రమించుకుని తనకు అన్యాయం చేశారని పేర్కొంటూ ఇటీవల తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసింది. అయినా అధికారులు పట్టించుకోవటం లేదంటూ సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో వృద్ధురాలు కరుణమ్మ నిరసన దీక్షకు దిగింది. ఈ క్రమంలో సిపిఎం నాయకులు సోషల్ మీడియా వేదికగా స్థానిక డిప్యూటీ సిఎం సతీమణి మల్లు నందిని చెప్పడం ద్వారానే బాధితురాలికి న్యాయం చేయడం లేదంటూ విమర్శలతో కూడిన పోస్టింగ్లు పెట్టారు. దీనిపై స్పందించి తహశీల్దార్ రాంబాబు నాయకులతో మాట్లాడుతూ ఫిర్యాదు మేరకు నిబంధనలకనుగుణంగా తమ పరిధిలో నోటీసులు జారీ చేయడం జరిగిందని, గడువు ముగియకపోవడంతో చర్యలు తీసుకోలేదని, ఇటువంటి తప్పుడు ప్రచారాలు, నిరసనలు, ధర్నాలు చేయడం సరైంది కాదని సిపిఎం నాయకులకు హితవు పలికారు. ఇటువంటి చర్యలు పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. వృద్ధురాలి స్థలం ఆక్రమించుకున్న వారికి నోటీసులు ఇచ్చామని, ఈ నెల 22తేదీ వరకు గడువు ఇవ్వడం జరిగిందని, అనంతరం ఇరుపక్షాల వద్ద ఉన్న ఆధారాల మేరకు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ పేర్కొన్నారు. డాక్యుమెంట్ ప్రకారం ఎవరు అర్హులైతే వారికి ఆస్థల ఇస్తామని చెప్పారు. వృద్ధురాలి స్థలం విషయంలో రాద్ధాంతం చేయవద్దని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తహశీల్దార్ హామీ మేరకు వృద్ధురాలు దీక్షను విరమించుకుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను మానుకోవాలి



**ప్రజాపక్షం/ మధిర :** వాస్తవాలు తెలుసుకోకుండా, ఆధారాలు లేకుండా కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ హెచ్చరించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దెందుకూరు గ్రామానికి చెందిన కనకపూడి కరుణమ్మ స్థల వివాదాన్ని సిపిఎం పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేసి సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. సిపిఎం నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరో చెప్పింది విని మల్లు నందినిపై అసత్య ప్రచారం చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ స్థల వివాదంలో కాంగ్రెస్ పార్టీకి కాని, మల్లు నందినికి కాని ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సోషల్‌మీడియాలో వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టింగ్‌లు పెట్టవద్దని, అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించాల్సి వస్తుందని హితవుపలికారు. ఈ సమావేశంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ, నాయకులు కర్నాటి రామారావు, పత్తెపరపు సంగయ్య, బొమ్మకంటి హరిబాబు, షేక్.జహంగీర్, షేక్.బాజీ, తలుపుల వెంకటేశ్వర్లు, మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు

**-ప్రైజ్ మనీ రూ. 2.50 లక్షలు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలను ఈనెల 22 నుంచి ఖమ్మం సర్దార్ పటేల్ మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఖమ్మంజిల్లా టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చల్లపల్లి శ్రీనివాస్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి తెలిపారు. గురువారం సర్దార్ పటేల్ మైదానంలో ఖమ్మం టెన్నిస్ అరేనా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా క్రీడల అభివృద్ధి సంస్థ, ఖమ్మంజిల్లా టెన్నిస్ అసోసియేషన్ (కెడిటిఏ) ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి మార్చి ఒకటి వరకు చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్ (మెన్స్) నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో జాతీయ స్థాయి క్రీడాకారులైన 145 మంది క్రీడాకారులు ఇప్పటి వరకు తమ ఎంట్రీలు నమోదు చేసుకున్నారని వారు తెలిపారు. ఆలిండియా ఏడవ ర్యాంకు క్రీడాకారుడు కూడా పాల్గొంటున్నారని వారు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతకు రూ. 2.50 లక్షలు ప్రైజ్ మనీ ఉంటుందన్నారు. ఈ పోటీలకు చీఫ్ రిఫరీగా ప్రవీణ్ నాయక్ వ్యవహరిస్తారని వారు తెలిపారు. క్రీడాకారులకు అన్ని రకాల వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మొట్టమొదటిసారిగా జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు ఖమ్మం వేదిక కానుందని వారు తెలిపారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ టెన్నిస్ పోటీలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా॥ అనిల్ కాసినేని, కోశాధికారి కాంపాటి సత్యనారాయణ, మద్దినేని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పంట నమోదు కార్యక్రమం : ఏడిఏ సరిత

**ప్రజాపక్షం/కూసుమంచి :** కూసుమంచి మండలంలోని గురువారం జీళ్ళచెరువు గ్రామంలో డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డిజిటల్ పంటను మొదటి కార్యక్రమాన్ని పొరపాట్లు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఏఈఓలకు సూచించారు. అనంతరం రైతులకు పామాయిల్ పంటపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్ రైతులు పాల్గొన్నారు.



# ''కోడ్'' అమలు తీరుపై విమర్శలు







**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న శిలాఫలకాలపై రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల పేర్లు కనపడటంతో ప్రజల నుంచి పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కల్లూరు లోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఉన్న శిలాఫలకాలకు పేర్లు కనబడుతున్న వాటికి ఎలాంటి చాటు ఏర్పాటు చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. దీనిపై కల్లూరులో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు జరుగుతున్నట్లు ఒకరినొకరు చర్చించుకుంటున్నారు. ఆ ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటారో లేదో అనుకుంటున్నారు. ఈ విషయమై అధికారులను వివరణ కోరగా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు బాధ్యత అని ప్రభుత్వ కార్యాలయాలలో శిలాఫలకాలకు పేర్లు కనపడుతున్నట్లయితే సంబంధిత అధికారుల బాధ్యత అని వివరించారు. ఈ విషయమై ఉల్లంఘన జరిగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో పేర్కొన్నారు.

# పేరువంచలో కల్తీ అవుతున్న మంచినీరు

**-పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి**





**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పేరువంచలో పాఠశాల ఆవరణలో ఉన్న మంచినీటి ట్యాంకు వద్ద గేట్ వాల్ ఛాంబర్ లో మంచినీరు లీకై కల్తీ అవుతూ కంటికి కనిపిస్తున్నా కూడా నిర్లక్ష్యంతో పంచాయతీ సిబ్బంది అధికారులు అవే నీటిని ప్రజల ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా కల్తీ నీటిని సరఫరా చేయటంతో ప్రజలు అనేక విధాలుగా ఆరోపణలు విమర్శలు చేస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి పట్టించుకోవడంలేదని గ్రామపంచాయతీ ప్రజలు తెలుపుతున్నారు. గేట్ వాల్ ఛాంబర్ పై మూత లేకపోవడం వల్ల కోతులు, కుక్కలు, జలకాలాడుతూ అవే నీటిని తాగుతూ కల్తీ నీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నారు. మరమ్మత్తులు చేసి మంచినీటిని అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రైవేట్ వెంచర్‌కు నేషనల్ హైవే మట్టి..!

**- ఒక్కో డంపర్ లోడ్‌ను రూ.వెయ్యికి అమ్ముకున్న వైనం**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని మున్సిపాలిటీ పరిధిలో గల రెడ్డిపల్లి వద్ద ఖమ్మం,కొరవి రహదారి విస్తరణ పనులు గురువారం జరుగుతున్నాయి. ఇందులో ప్రొక్లైన్ ద్వారా రహదారి ఏర్పాటుకు వేన్ హెచ్‌హైవే సిబ్బంది మట్టిని తీశారు. దానిని అక్కడికి కూత వేటుదూరంలో ఉన్న ఓ వెంచర్ లోకి మట్టిని స్వయంగా వారి దంపర్ల ద్వారా తరలించారు. అలాగే ఓ ప్రైవేట్ టిప్పర్‌ను ఏర్పాటు చేసుకుని మట్టిని తరలించారు. ఈ మట్టిని ఒక్కో ట్రిప్పుకు రూ.వెయ్యి చొప్పున నేషనల్‌హైవే సిబ్బంది అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధ్దగోలు వ్యవహారంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.